RNI NO.TELTEL/2023/90455

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 154 ఆదివారం మార్చి 30 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ఉర్దూకు స్థానం ఎక్కడ....?

**- పురపాలక ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం ఎందుకు లేదు**
**- ఇఫ్తార్ పార్టీలో కానరాని కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మైనారిటీ డిపార్ట్మెంట్ అధికారి, ఆర్డీఓ**
**బిఇదేనా రెండు కళ్ల సిద్ధాంతం**
**బిబి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మొయిజ్**




మనప్రజాప్రతినిధి//సిద్ధిపేటజిల్లా:పూర్తి సెక్యూలర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం లో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం లకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఎక్కడ కూడా ఉర్దూ భాష కనిపించలేదని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ మొయిజ్ మండిపడ్డారు. శనివారం అయన సిద్దిపేట లో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత కెసిఆర్ ఉర్దూ ను రెండవ అధికారిక భాష గా ప్రకటించారు, కానీ ప్రభుత్వం పరంగా నిర్వహించిన అధికారిక కార్యక్రమం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో ఉర్దూ భాష ను చిన్న చూపు చూడటం సమంజసం కాదన్నారు. ఈ అధికారిక కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మైనారిటీ ఆఫీసర్, ఆర్డీఓ లు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. ఇఫ్తార్ పార్టీ అనేది ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా నిర్వహించడం జరిగిందన్నారు. ఏదో కంటి తుడుపు చర్యగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్టున్నారని ఎద్దేవా చేశారు. ముస్లిం సమాజం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూపన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సిద్దిపేట పురపాలికలో ప్రజా ప్రతినిధులకు ఇఫ్తార్ విందుకు ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అంటే అంత చులకనా అని ప్రశ్నించారు. అందరిని సమానంగా చూస్తామన్నా సీఎం రేవంత్ రెడ్డి మాటలకు స్థానిక నాయకులు ఖాతర్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా రంజాన్ ఇఫ్తార్ విందు కు వచ్చిన నిధులను కాంగ్రెస్ పార్టీ కేవలం మైనారిటీ ల ఓట్ల రాజకీయల కోసమే వాడుకుంటుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధిలకు సమాచారం ఇవ్వకుండా ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేయడం... ఎలాంటి పదవులు లేకున్నా వారిని అతిథులుగా పిలవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సమావేశం లో ఇట్టి కార్యక్రమం లో నాయకులు ఆదాబ్ మొయిజ్, అహ్మద్,షౌకత్, గోరేమియా,కలీం,జాకిర్, గౌస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిన



**-అన్ని వర్గాల సంక్షేమమే బీజేపీ ధ్యేయం**
**-ముస్లింలకు రంజాన్ తోఫాల అందజేత**
**-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్**



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:అన్ని వర్గాల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ ధ్యేయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వేణుగోపాల్ అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని సిద్దిపేట మున్సిపాలిటీ పరిధి పదిహేడవ వార్డు లోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా లను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి వేణుగోపాల్ మాట్లాడుతూ... హిందు, ముస్లింలు స్నేహ భావంతో పండుగలు జరుపుకోవాలని కోరారు. హిందు బంధువులకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సందీప్, అజేయ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు

## - "విశ్వావసు"లో విజయాలు సిద్ధించాలి
## - జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు..
## - మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు సిద్దిపేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ.. ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు మీ విజయాలకు ఆరంభం కావాలని కోరుకుంటూ... తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వా వసు నా విశ్వం అంత ఆనందం తో విరిజిల్లాలని ఆకాంక్షించారు. విశ్వా వసు అంటే విశ్వాసం, నమ్మకమని అదిశగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రభుత్వాలు నిలుపుకోవాలన్నారు.. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాదించి పురోగమనంలోకి వచ్చింది.. ఈ పదిహేను నెలల్లో ప్రజా సంక్షేమ రాష్ట్ర అభివృద్ధి పేరు ప్రతిష్ట లు తిరుగోమానం లోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తో ఈ మండు టెండల్లో చెరువులు, చెక్ డ్యామ్ లు మత్తళ్లు దుంకుతున్నాయని.. కొంత ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి తో క సాగు నీటి ఇబ్బందులు తలెత్తి రైతులు ఆందోళన చెందుతున్నరన్నారు...ఈ యేటా వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు.

# ఉగాది శుభాకాంక్షలు

## -ఉగాది శుభాకాంక్షలు తెలిపిన టిపిసి మాజీ బోర్డు మెంబర్ భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు
## -ఇందు బంధువులకి శ్రీ శార్వరి నామ సంవత్సర ఈ ఉగాది మీ అందరికీ ఎంతో ఆనందాన్ని సౌభాగ్యాన్ని అందించాలని కోరుకుంటూ కొత్త జీవితం కొత్త ఆశ కొత్త ఆకాంక్షాలు, కొత్త ప్రారంభ మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతూ ఇంటింటా ఆనందాన్ని మోసుకుంటూ వచ్చిన ఈ కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరికి సంపూర్ణ సుఖసంతోషాలు కలగాలి



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:శ్రీ శుభ కృత్ నామ సంవత్సరం ఆరంభం సందర్భంగా ప్రతి ఒక్కరికి అన్ని శుభాలే జరగాలి తీపి చేదు కలిసిందే జీవితం కష్టం సుఖం తెలిసిందే జీవితం , ఆ జీవితంలో ఆనందోత్సహాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినం ఈ కొత్త ఏడాది మీకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని అందించాలని వసంతం మీ ఇంట రంగు వల్లుల అద్దాలి కోకిలమీ అతిథిగా రావాలి కొత్త చిగురులు ఆశలు తోరణాలు కట్టాలి భవిష్యత్తులో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పాలన రావాలి జీవితంలో ఆనదోత్సహాలను పంచేందుకు వచ్చేది ఉగాది పండుగ ఈ ఉగాది ప్రజల జీవితాలో ఉషస్సులు నింపాలని యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాల శుభాలు జరగాలీ ఆయురారోగ్యాలతో సకల శుభాలు చేకూర్చాలని నూతన సంవత్సరానిదీకి ఆశవాహదు రైతులకు మేలు జరగాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హుజూర్ నగర్ నియోజకవర్గం, నేరేడు చర్ల పట్టణ మరియు, పరిసర ప్రాంత ప్రజలందరికీ శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన పోకల వెంకటేశ్వర్ల

# ఉగాది
# శుభాకాంక్షలు

## - “విశ్వావసు”లో విజయాలు సిద్ధించాలి
## - జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు..
## -చలసాని రాజీవ్ చలసాని ఫౌండేషన్ చైర్మన్



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా చలసాని రాజీవ్ (ఎన్ ఆర్ ఐ)చలసాని ఫౌండేషన్ చైర్మన్ హుజూర్ నగర్ మరియు నేరేడ్చర్ల మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ.. ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు మీ విజయాలకు ఆరంభం కావాలని కోరుకుంటూ... తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వా వసు నా విశ్వం అంత ఆనందం తో విరిజిల్లాలని ఆకాంక్షించారు. విశ్వా వసు అంటే విశ్వాసం, నమ్మకమని అదిశగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రభుత్వాలు నిలుపుకోవాలన్నారు.. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు. ఈ యేటా వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్ధించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు.

# ఉగాది
# శుభాకాంక్షలు

మనప్రజాప్రతినిధి//సిద్ది పేట:సిద్ది పేట నియోజకవర్గ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు అధికారులకు అనధికారులకు ఉద్యోగులకు ప్రజా ప్రతినిధులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి

